**A** అడల్ట్స్ ఓన్లీ కథ!

ఆదివారం.

సాయంత్రం ఆరు గంటలు.

ఇంకా కొంచెం ఎండగానే వుంది.

హోటలు మెట్లు దిగుతూ సిగరెట్ అంటించుకుందుకు ఒకసారాగిన సుగుణ్ సిగరెట్ ఒక దమ్ము లాగి అటూ ఇటూ చూశాడు.

రోడ్డుమీద-

అతను ఆశ్చర్యపోయాడు నివ్వెరపోయాడు.

కలా నిజమా అని అనుమానపడ్డాడు.

సుగుణ్- బ్రహ్మచారి. శతమర్కటాలు కాదు సరికదా ఒక్క మర్కటం కూడా కాదంటార తని సహోద్యోగులూ, తెలిసిన మిత్రులూ. మరీ సన్నిహితులు పప్పుముద్దంటారు కూడా. అందుకు కారణం సుగుణ్‌కి తెలుసు.

తను- వాళ్లలా 'బ్లూ'తు చిత్రాలు చూడడు దొంగతనంగా. సెక్స్ జోకులు వెయ్యడు. ఆడవాళ్ల మీద అసభ్యపు విసుర్లు విసరడు. అందుకని వాళ్లు తనకలాటి సర్టిఫికెటిచ్చేశారు తను అడక్కుండానే. కానీ-

వాళ్లకి తెలియదు. తను ఈమధ్య సెలవుపెట్టి అజంతా, ఎల్లోరా గుహలతో పాటు ఖజురహో, కోణార్క్‌లు సందర్శించి వచ్చాడని. విచిత్రమేమిటంటే- ఆ శిల్పాలలో వెనక్కి తిరిగి వున్న స్త్రీలే తననాకర్షించారు.

ఏం? అలా నచ్చకూడదా? తనిష్టం. పుర్రెకో బుద్ధీ జిహ్వాకో రుచీ అనలేదూ అనుభవజ్ఞులు? ఒకతనికి గుండు చేయించుకున్న స్త్రీయే సెక్సీగా కనిపిస్తుందట. అలాగే తనకీ వెనుదిరిగి ఉన్న స్త్రీ నచ్చింది. ఆ శిల్పాలని చూస్తుంటే- అవి వాస్తవమేనా, లేక కవి చమత్కృతిలా శిల్పి చమత్కారాలా అని సందేహం కలిగింది.

నిజంగా అలాటి... అంతంతేసి పిరుదులూ... అంత అందమైన వెనుకభాగమూ గల స్త్రీలీ భూమ్మీద ఉంటారా అనిపించింది.

రోడ్డుమీద... ఆమె...

తన సందేహాన్ని నివృత్తి చేయడానికే సాక్షాత్కరించినట్టు- కదలిపోతోంది.

ఒంటినీ, ఆలోచనలనీ అదుపులోకి తెచ్చుకుని- అవకాశాన్ని చేజారిపోనివ్వకూడదనుకుంటూ సుగుణ్ ఆమె వెంటపడ్డాడు.

అజంతా శిల్పమే అనుకున్నాడామెను చూస్తూ.

సాయంత్రపు ఎండలో...

కనకాంబరం రంగు చీరలో...

వాటిమీద తలపెట్టుకుని సేదతీరితే ఎంత అలసట అయినా ఇట్టే మాయమై పోదూ మంత్రమేసినట్టు!

ఆమె తలకట్టు చిత్రంగా వుంది. ముడా? జడా? ఏమను న్నట్టు?

జుత్తు ముడి... కింద... మెడ వెనుక భాగం చిరు వొంపు తిరిగి- ఎంత చక్క-



# బ్లాక్ బ్యూటీ

రాజ్

ఉంది!

భుజాలు- వెన్ను పై భాగంలో ఏకమవడ - సెలయేరు సున్నితంగా మలుపు తిరిగినట్టే.

ఆ వెన్ను ఎంత సుందరంగా ఉందీ వస్త్రం లోంచి కూడా. నడుము నాజూకు తనం... నడుము దిగువ... పిరుదులలో ఏక మయ్యే తావు... ఇంద్రధనుస్సు వొంపులే. చీర ఎంత చక్కగా కట్టిందీ! నడుం ంటే వలయాకారంలో తిరుగు తున్న ఘన పిరుదులు. ఇలాంటి వారు శృంగా ంలో అపరిమిత

## కాశ్మీరా బాధ

**బాలీవుడ్‌లోకొచ్చి ఇన్నేళ్లవుతున్నా ఇంతదాకా సరయిన బ్రేక్ రాని అందాల తార కాశ్మీరా షాకి రాకరాక ఓ మంచి వేషం వచ్చింది 'రోషిణి' అనే సినిమాలో. అయితే ఇలాంటి వేషంలో తన సత్తా నిరూపించుకోవాలని ఎంతో ఆశపడింది కాశ్మీరా. అయితే తన పాత్రకి మరో మనిషిచేత డబ్బింగ్ చెప్పించారట నిర్మాతలు. 'నిజంగా ఈ సంగతి తెలిసి షాక్ తిన్నాను. ఏం నా గొంతు అంత బాగోదా? అంత మంచి వేషానికి నేను డబ్బింగ్ చెప్పకపోతే ఇక విలువేముంటుంది?' అంటూ వాపోతోంది.**

సౌఖ్యం దిస్తారట. చదివాడు.

తనకీ శృంగారం తెలుసు. బోలెడంత ఇష్టం. కానీ తన దృష్టిలో శృంగారం- వ్యక్తిగతంగా ఎంజాయ్ చేయవలసిందేకానీ పదిమందిలో చర్చకి పెట్టే బాగోతం కారాదని.

గజగమన... మరాళగామిని... హంసన క... అనుకుంటూ ఆమె వెనకనే నడవసాగాడు.

అలా నడుస్తున్న అతనిలో... 'వెనక నుం చి ఇంత అందంగా ఉంది. ముందు నుంచి ఎలా ఉంటుందో? ఈ బ్యాక్ బ్యూటీ ముఖ సౌందర్యమెంతటిదో? చంద్ర మును పోలు ముఖము... నెలవంక నొసలు... కలువరేకుల వంటి కనులు... గులాబీ పెదవులు... ఆపిల్ బుగ్గలు... మధుకలశాల్లాంటి వక్షం... ముందు నుంచీ ఆమె ఎలా అయి ఉండొచ్చు. కానీ వెనక నుంచి వున్నంత సుంద రంగా మాత్రం ఉండదు.

ఈ బ్యాక్ బ్యూటీ... పృష్ఠ సౌందర్యం తో తృప్తిపడడం మేలు.

ఈమె మెడ వంపుని ముద్దుపెట్టుకోగలిగితే...

నడుమునొరిని నిమురగలిగితే...

పిరుదులను మర్దించగలిగితే...

తొడలను స్పృశించగలిగితే...

జన్మ- ధన్యమే ధన్యం. బతుకు- పుణ్యమే పుణ్యం.

అబ్బా... రోడ్డు మీద జనం... బ్యాక్ బ్యూటీని తనివితీరా చూసుకోనివ్వకుండ కళ్లకే కాళ్లకే అడ్డం పడుతూ- తన అదృష్ట ఫమయాన్ని తగ్గించేస్తూ... హరించేస్తూ. హమ్మయ్య... తన బ్యాక్ బ్యూటీ సైడ్ రోడ్డు పట్టింది. శ్రీపతి ఉండే రోడ్డు. తనకి తెలుసు. ఆ రోడ్డు మీద ఆట్టే జనం వుండరు. తన బ్యూటీని తనివితీరా చూసు కుని తరించొచ్చు. ఆ దివ్యసుందర విగ్రహాన్ని కళ్లనిండా చూసుకుని మనసునిండా నింపుకోవచ్చు. హృదయంలో... ఆ అద్భుత, అపురూప, అమోఘ అందాన్ని గాఢంగా ముద్రించుకోవచ్చు. కనువిందు చేసుకోవచ్చు. ఎంత సౌష్టవం! ఎంత సౌందర్యం!

బట్టలలోనే ఇంత బ్రహ్మాండంగా ఉన్న బ్యాక్ బ్యూటీ- బర్త్‌డే సూట్‌లో మరెంత అందంగా ఉంటుందో!

ఊహలలో తేలిపోతున్నాడతను.

సరిగ్గా అప్పుడు...

రసభంగం చేస్తూ- పిలుపు "సుగుణ్"

అతను వెంకట్. సహోద్యోగి.

సుగుణ్ చేదుగా మొహంపెట్టి "ప్లీజ్ నన్నిప్పటికొదిలేయండి. ఆ అద్భుత సౌందర్యం... " అన్నాడు బంకట్ అనే నిక్‌నేమ్ గల అతన్ని వేడుకుంటున్నట్టే.

"అలాగే, కానీ ఆమె ఎవరనుకున్నావ్?"

"ఎవరు? ఆ కనకాంబరం చీర కట్టిన సౌందర్యాధిదేవత ఎవరు?"

"మన కొలీగ్ శ్రీపతి శ్రీమతి" అనేసి వెళ్లిపోయాడు- జింకట్ అనే మరో నిక్‌నేమ్ కూడా గల బంకట్ ఉరఫ్ వెంకట్.

సుగుణ్‌కి ఒక్కసారి పెద్ద షాక్ తగిలినట్టే అయింది.

'శ్రీపతి శ్రీమతి'- గొణుక్కున్నాడు తనలో తానే. ఆమె పేరు చరిత. తాను శ్రీపతి యింటికెన్నో సార్లు వెళ్లాడు. ఆమెను చూడడమే కాదు, ఆమె చేతి టిఫిన్లూ, టీలూ అందుకున్నాడు కూడా. అయితే తను అన్నిసార్లూ ఆమె ముఖాన్ని మాత్రమే చూసి వుంటాడు. ఆమె ఎలా చూసినా కూడా అందగత్తే.

శ్రీపతి ఆఫీసు పనిమీద క్యాంపుకెళ్లాడు. ఎల్లుండి కానీ రాడు.

ఇప్పుడు చరిత ఒక్కతే ఉంటుంది, వెళితే?

ఆలోచనలు తెమిలే లోగానే అతని కాళ్లు అప్రయత్నంగా అతన్ని ఇంటి ముందుకు చేర్చేశాయి. లోపలికి వెళ్లాలి.

అతని కాళ్లలో చిన్న వణుకు.


గొంతు పొడారిపోతూ... గుండెల్లో సన్నగా భయం...

లాభం లేదు. ఏదేమయినా హృదయ భారం దించేసుకోవలసిందే. లేకపోతే నిద్ర పట్టదు. ధైర్యే సాహసే... అను కుంటూ తలుపు కొట్టాడు.

తలుపు తెరుచుకుంది.

ఎదురుగా చరిత.

"మీరా? వారు ఊళ్లో లేరు" అందామె అతన్ని ఆశ్చర్యంగా చూస్తూ.



"అందుకే... మీతో కొంచెం మాట్లాడాలి" కంఠంలో తడబాటు- తప్పుచేసి వాడిలాగా.

"వాతోవా? ఏమిటి? ఉండండి. టీ తెస్తాను" అంటూ వెళ్లబోయింది.

"ప్లీజ్ టీ వద్దు. ఇప్పుడే హోటల్లో తాగాను"

"ఏమిటి అలా కంగారుపడిపోతున్నారు?" ఆమె అనునయంగా అడిగేసరికి- చివరికెలాగో గొంతు పెగుల్చుకుని

"ఇందాకా మీరెక్కడికో వెళ్లి వస్తున్నారు" అని ఆగాడు.

"ఇంట్లో ఒక్కర్తికీ ఏమీ తోచక అలా తిరిగొచ్చాను" అందామె.

"మీరు నన్ను దాటిపోయాక చూశాను. అంటే... వెనుక నుంచి మిమ్మల్ని చూశాను" అతని ధోరణి ఆమెకేమీ అర్థం కావడం లేదు.

"మీరనుకోలేదు. వెనక నుంచి మిమ్మల్ని పోల్చుకోలేకపోయాను, మీ ఇంటికి చాలాసార్లే వచ్చినా.. మిమ్మల్ని చాలాసార్లే చూసినా..."

ఈ మానవుడికున్నట్లుండి మెంటల్ ప్రాబ్లమ్ రాలేదు కదా? పాపం... పెళ్లి కావాల్సిన వాడు కూడా... జాలిగా చూసిందామె.

"క్షమించండి. మీరు... వెనక నుంచి.. మీది... చాలా అద్భుతమైన సౌందర్యమూ, సౌష్టవమూ" ఉలిక్కి పడిందామె.

"అజంతా, ఎల్లోరా శిల్పాలతో తులతూగల అపురూప సౌందర్యం మీది.. వెనక నుంచి"

ఆమెకు అతన్ని ఏమనాలో ఏం చేయాలో తోచినట్లు లేదు.

అయోమయంగానూ, కొంచెం కోపంగానూ చూసిందతని వైపు.

అతను భయపడినట్లు తల వంచేసుకుని, రెండోక్లాసు కుర్రాడు తడుముకుంటూ పాఠం అప్పజెప్పినట్లు-

"అంత అపురూపమయిన సౌందర్యం నా ముందు నుంచి కదులుతూంటే, కళ్లు తిప్పుకోలేక, దృష్టి మరల్చుకోలేక, వదలలేక.. వెంటనే నడిచాను. అనుసరించాను"

మరోమాట మీరితే చెంప పగలగొట్టడానికి చెప్పు ఎక్కడుందా అని ద్వారం మూలకి చూసింది.

"ఆ సౌందర్యాన్ని చూస్తూంటే నాలో ఎన్నో ఊహలు, ఆలోచనలు, కోరికలు' అవన్నీ చెబుతాడు కాబోలనుకుని సిద్ధపడిందామె.

"కాని అవి మంచివి కావు. సంస్కారవంతమైనవి కావు. నీచమైనవి. తుచ్ఛమైనవి. హేయమైనవి" అతనొకసారి ఆగాడు.

ఇతనికి ఖచ్చితంగా పిచ్చెక్కిందని నిర్ధారించేసుకుందామె. మొన్న మొన్నటివరకూ బాగానే వున్నాడే. ఎంతలో ఎక్కేసింది పిచ్చి!

'ఏడవలేకపోయావ్' అనుకుందామె కసిగా.

"అలాగ ఎందుకు చేశానంటే... మీరు వివాహిత అని గ్రహించలేకపోయినందువల్ల. మీరు మీరని తెలియక. వెనక నుంచి పోల్చుకోలేక. మీరు నా మిత్రుడి భార్య అని తెలియక"

ఐతే ఏమిటి? అని అడుగుతున్నట్లు భ్రుకుటి ముడిచి చూసింది.

"ఊహలలోనే అయినా మిత్రుడి భార్యని అలా వూహించుకోవడం మహాపాపమే. ఆలోచనలలో అయినా అది అపరాధమే. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే. పాపం పాపమే. ద్రోహం ద్రోహమే"

ఏమిటి సొద అన్నట్లు చికాగ్గా చూసింది చరిత.

"నేరానికి శిక్షయినా వుండాలి, క్షమ అయినా వుండాలి. దయచేసి చెప్పండి... మీరు నన్ను క్షమించగలరా? ఇప్పుడు మీరు క్షమిస్తేనే నేను ప్రశాంతంగా వుండగలను. మామూలుగా నిద్రపోగలను"

"క్షమిస్తాను. కానీ ఒక షరతు"

"ఏమిటి?"

"మీరు మళ్లీ ఎప్పుడూ మా ఇంటికి రాకూడదు. నేను మూడంకెలు లెక్కపెట్టేలోగా మీరు బయటకు వెళ్లిపోవాలి" అని ఆగి "ఒకటి" అంది.

ఆమె 'రెండు' అనవలసిన అవసరమే లేకపోయింది. ☆


# ఉత్తర భారత యాత్రలు

| | | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | Vaishno Devi-Dalhousie-Amritsar-Kullu-Manali-Delhi. | Every Mon. | 4,500/- |
| 2. | Delhi-Shimla-Kullu-Manali-Rohtang pass-Chandigarh-Kurukshetra-Delhi. | Every Friday | 3,500/- |
| 3. | Delhi-Jaipur-Ajmer-Pushkar-Agra-Delhi *(By A/C Coach)* | Every Mon. | 2,000/- |
| 4. | Delhi-Mussoorie-Haridwar-Rishikesh- Lakshman Jhoola-Delhi | Every Tue./Fri. | 1,000/- |
| 5. | Delhi-Badrinath-Kedarnath-Delhi. | Every Mon./Fri. | 4,000/-* |
| 6. | Delhi-Badrinath-Kedarnath-Gangotri-Yamunotri-Delhi. | Every Fri. | 6,500/-* |
| 7. | Delhi-Mathura-Agra-Allahabad-Varanasi-Sarnath-Gaya-Bodh Gaya-Ayodhya-Delhi. | Ist & 3rd Saturdays | 5,500/-* |

Fare includes twin sharing room accommodation, transport and guide services. We are running L F.C tours for all Bank employees. All tours are by Super Deluxe buses, starting from our New Delhi Office. Contact our offices for advance reservations at **Mumbai Ph: 4326895, Chennai Ph: 5385253, Bangalore Ph: 2262633, Vizag Ph:745565, Vijayawada Ph: 576624.**

మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల హోటల్ సదరన్‌లో బస చేయండి. రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి/ సుప్రభాత్ రెస్టారెంట్లలో మాత్రమే లభించును.

**HOTEL SOUTHERN /**

*Includes vegetarian food enroute.

## SOUTHERN TRAVELS (P) LTD.

(Recognised by Ministry of Tourism, Govt. of India)
Since 30 years in service
ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ

**Head Office:** 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi-5, Ph: 5739508, 5722210, Fax: 011-5751308. E-mail: southern@del2.vsnl.net.in.

Mustafa Towers, Near Hotel Ayodhya, Lakdi-ka-pul, Hyderabad-4. Ph: 3307658, 3307933, Cell: 98490-03679, 98481-52883.